www.republichindustan.in

RNI REG.NO. TELTEL/2021/83468

# రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక




సంపుటి: 2 సంచిక: 120 | గురువారం 03 సెప్టెంబరు 2026 | ఆదిలాబాద్ | హైదరాబాద్ | ఎడిటర్ : రాథోడ్ రాజు | పేజీలు : 4 | వెల: రూ.2.00



## ఇన్వెస్ట్ తెలంగాణలో...

## రక్షణ ఎక్స్ పో ప్రారంభించండి

**కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్కు సిఎం రేవంత్ వినతి**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 02:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు హాజరుకావాలని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా ఈ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో భాగంగా నిర్వహించే రక్షణ ఎక్స్పో- 2026ను ప్రారంభించాలని రాజ్నాథ్ సింగ్ ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో

2వ పేజీలో...

## బీజేపీ పని షురూ...

**హైదరాబాద్, సెప్టెంబర్ 02:** తెలంగాణాకు చెందిన జి కిషన్ రెడ్డి సీనియర్ నాయకుడు. ఆయన విద్యార్థి రాజకీయాల నుంచి బీజేపీలో పనిచేశారు. ఏబీవీపీ నుంచి యువ మోర్చా దాకా అక్కడ నుంచి బీజేపీలో అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉమ్మడి ఏపీలో పనిచేశారు. ఆయన ఎమ్మెల్యేగా అంబర్ పేట నుంచి మూడు సార్లు గెలిచారు. శాసన సభా పక్ష నాయకుడిగా కూడా వ్యవహరించారు. ఇక గత రెండు పర్యాయాలుగా ఆయన ఎంపీగా గెలిచారు. సికింద్రాబాద్ నుంచి ఆయన ప్రాతినిధ్యం వహిస్తూ కేంద్రంలో మంత్రిగా ఏడేళ్ళుగా కొనసాగుతున్నారు. తెలంగాణా బీజేపీకి కూడా ఆయన 2023 ఎన్నికలకు ముందు మరోసారి వ్యవహరించారు. ఇంతటి సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర ఉన్న కిషన్ రెడ్డిని బీజేపీ పార్టీ వ్యవహారాలకు



2వ పేజీలో...

పూర్తిగా వాడుకుంటుంది అన్న ప్రచారం అంతసాగుతోంది. బీజేపీ కీలక మార్పులు చేయబోతోంది అని అంటున్నారు. తెలంగాణలో ఈసారి ఎలాగైనా అధికారం అందుకోవాలని బీజేపీ చూస్తోంది. ఈ నేపథ్యంలో త్వరలో చేపట్టబోయే కేంద్ర మంత్రి వర్గ విస్తరణలో బీజేపీ ప్రాతినిధ్యం ఈ రాష్ట్రంలో

## మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు

## మీడియా చిట్ చాట్ లో రేవంత్ పై ఫైర్

**న్యూఢిల్లీ02:** బుధవారం మంత్రి కొండా సురేఖ ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నేతలతో భేటీ అయ్యారు. తరువాత మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేసారు.నాపై చర్యలు తీసుకుంటే బీసీలు ఏకమవుతారు. కేసీ వేణుగోపాల్ అపాయింట్మెంట్ దొరకలేదు. నా బిడ్డ మాట్లాడితే నాకు ఎందుకు శిక్ష వేస్తారని అన్నారు.మహిళలు స్వతంత్రంగా బతకాలని రాహుల్ చెపుతున్నారు.నా కూతురు మాట్లాడిన దానికి నాపై చర్యలు తీసుకోవద్దు.మల్లికార్జున ఖర్గేను కలిశాను.నేను నా వివరణ ఖర్గేకు ఇచ్చాను.నాపై చర్యలు తీసుకో కంటే ముందు సీఎం పై చర్యలు తీసుకోవాలి.పదేళ్లు తానే సీఎం అని రేవంత్ ఎలా అంటారు. పొంగులేటి, బట్టి భార్య కమిషన్ల పైన కూడా చాలా ఫిర్యాదులు వచ్చాయి.దానిపైన ఎందుకు మాట్లాడటం లేదని అన్నారు.చాలామంది రెడ్లు మాట్లాడితే వారి పైన ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆమె ప్రశ్నించారు.



## ఫతేనగర్ రైల్వే స్టేషన్ పరిశీలించిన ఎంపీ ఈటల

**కూకట్పల్లి 02:** కూకట్పల్లి పరిధిలోని ఫతేనగర్ రైల్వే స్టేషన్ను మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్లో నూతనంగా నిర్మించిన మెట్లను పరిశీలించిన ఆయన, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కొద్దికాలం క్రితం ఇక్కడ ఉన్న రైల్వే స్టేషన్ మెట్లు కూలిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్ తన చొరవతో హుటాహుటిన నూతన మెట్ల నిర్మాణాన్ని పూర్తి చేయించారు. ఈ నేపథ్యంలో స్థానికులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రధాన సమస్యలు మరియు స్థానికుల విజ్ఞప్తులు రైల్వే ట్రాక్ దాటేందుకు ఫతేనగర్




2వ పేజీలో...

బ్రిడ్జిపైకి ఎక్కి దిగడం మహిళలు, వృద్ధులకు తీవ్ర ఇబ్బందిగా మారుతోందని, ఇక్కడ వెంటనే ఎలివేటర్ ఏర్పాటు చేయాలని కోరారు.తాగునీటిలో డ్రైనేజీ నీరు కలుస్తోందని, మురికి నీరు వస్తుండటంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఫతేనగర్కు సమీపంలోని లాల్ బహదూర్ శాస్త్రి నగర్లో సుమారు 10 వేల పేద కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇక్కడ వేలాది మంది పిల్లలు ఉన్నప్పటికీ పదవ తరగతి వరకు సరైన పాఠశాల సౌకర్యం లేదని, దీంతో విద్యార్థులు ప్రాణాలకు తెగించి రైల్వే ట్రాక్ దాటి సనత్నగర్కు వెళ్లాల్సి వస్తోందని వాపోయారు. పిల్లల చదువుల నిమిత్తం ఈ ప్రాంతంలో 10వ తరగతి వరకు ఒక ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు.సమస్యల పరిశీలన అనంతరం




## కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై

## బీఆర్ఎస్ ఛార్జిషీట్...

**కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలం**
**ఎటు చూసినా విధ్వంసం, వికృతం**
**జలద్రోహం చేస్తున్న జలగల పాలన**
**అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో**
**వెయ్యిరోజుల్లో 4.50లక్షల కోట్ల అప్పులు**
**సిఎం రేవంత్ పాలనపై నిప్పులు కక్కిన కెటిఆర్**

**భూములు నిషేధిత జాబితాలోపెట్టి30శాతం కమీషన్ల రుణమాఫీ, పెన్షన్లు.ఉద్యోగాలు అన్నీ మోసపూరిత హామీలే**

**హైదరాబాద్, సెప్టెంబర్ 02:** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్ విడుదల చేసింది.

2వ పేజీలో...



## దివంగత రాజశేఖర్ రెడ్డికి నివాళుల్పించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్02:** అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో తనదైన ముద్ర వేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన దివంగత నేత డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి అని ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.సాగు నీటి ప్రాజెక్టులు, ఔటర్ రింగు రోడ్డు వంటి అభివృద్ధి పనులు, రుణమాఫీ, ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలతో పాలనపై చెరగని ముద్ర వేసిన నాయకుడని ఈ సందర్భంగా డాక్టర్ వైఎస్సార్ సేవలను స్మరించుకున్నారు. దివంగత నేత వైఎస్సార్ కి నివాళు లర్పించిన వారిలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ , డాక్టర్ మల్లు రవి , సురేశ్ షెట్కార్ , పోరిక బలరాం నాయక్ ఉన్నారు.

## ఆదిలాబాద్, మామూనూరు (వరంగల్) విమానాశ్రయాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి**

తెలంగాణలో ఆదిలాబాద్, మామూనూరు (వరంగల్) విమానాశ్రయాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు కి విజ్ఞప్తి చేశారు. మామూనురు విమానాశ్రయానికి అవసరమైన భూ సేకరణను పూర్తి చేసి ఇచ్చామని తెలిపారు.ఢిల్లీలోని పౌర విమానయాన శాఖ కార్యాలయం రాజీవ్ గాంధీ భవన్లో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో కార్గో, ప్యాసింజర్ టెర్మినల్, ఎంఆర్వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్హాలింగ్) వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. ఆదిలాబాద్లో రన్వే ఫైనలైజ్ చేయడానికి సంబంధించి రక్షణ,

2వ పేజీలో...



## రాష్ట్రపతితో నితిన్ నబిన్ భేటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్02:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ భేటీ అయ్యారు. రాష్ట్రపతి భవన్లో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాల పై ఇరువురు చర్చించినట్లు సమాచారం. ఇటీవల బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్ మర్యాద పూర్వకంగా రాష్ట్రపతిని కలిసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలను నితిన్ నబిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈరోజు నేను గౌరవనీయ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారిని మర్యాదపూర్వకంగా కలిశాను. యన సౌమ్య స్వభావం, దేశానికి చేసిన అచంచలమైన సేవ మనకు ఎంతో నేర్పుతాయి. ఆయన మార్గదర్శనం మన దేశం, సమాజం యొక్క ఉన్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేయడానికి మనకు నూతన శక్తిని, స్ఫూర్తిని ఇస్తుంది.' అని నితిన్ నబిన్ రాసుకొచ్చారు.



## కవిత ఆ వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారా

**హైదరాబాద్, సెప్టెంబర్ 02:** తెలంగాణా రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వైఖరి ఆమె రాజకీయ ధోరణి ప్రత్యర్థులను ఎంచుకునే విధానం అదే సమయంలో ఆమె చేస్తున్న విమర్శలు చర్చనీయాంశం అవుతున్నాయి. ఆమె తన సొంత కష్టాలను జనంలో పెడుతూ కన్నీరు పెడుతున్నారు. ఆమె తనను బీఆర్ఎస్ ఎందుకు సస్పెండ్ చేసింది అని ప్రశ్నిస్తున్నారు. తండ్రి కేసీఆర్ కి తనకు మధ్య చిచ్చు పెట్టారంటూ కొందరు నేతల మీద విమర్శలు చేస్తున్నారు. ప్రత్యేకించి రెడ్లను ఆమె టార్గెట్ చేస్తున్నారు అని అంటున్నారు. ఆమె ఎందుకు ఈ విధానాన్ని ఎంచుకున్నారు అన్నదే ఇపుడు సర్వత్రా చర్చనీయాంశం అవుతోంది. సోషల్ మీడియా కోసమా : ఇదిలా ఉంటే కల్వకుంట్ల కవిత సోషల్ మీడియాలో ప్రచారం కోసం మాట్లాడుతున్నారు అన్న చర్చ సాగుతోంది. ఆమె ఏమి మాట్లాడాలనుకుంటున్నారు, ఏమి మాట్లాడుతున్నారు అన్నది అర్థం కావడం లేదని అంటున్నారు. ఆమె మాటలు ఆమె చేస్తున్న వ్యాఖ్యల మీద బయట ఇదే డిస్కషన్ అవుతోంది. కవిత ఎంపీగా చేశారు, ఎమ్మెల్సీగా చేశారు, కానీ ఆమె చేస్తున్న విమర్శలు కానీ రాజకీయ వ్యాఖ్యానాలు కానీ పరిణితి లేకుండానే చేస్తున్నారా అన్న చర్చ కూడా సాగుతోంది. ఆమె ఏ రోజు ఎవరిని టార్గెట్ చేస్తారో కూడా అర్థం కావడం లేదని అంటున్నారు. ఒక రోజు ఆమె హరీష్ రావు మీద ఘాటు అయిన విమర్శలు చేస్తారు. ఆ మరుసటి రోజు హరీష్ రావుని క్షమిస్తాను అంటారు, ఆ వెంటనే మరో నేత మీద మండిపడతారు, ఇలా ఆమె చేస్తున్న విమర్శలకు విలువ ఉంటుందా అన్న చర్చ సాగుతోంది. ఇక కవిత హరీష్ రావుని తిడుతూ ఒక రోజు స్టేట్మెంట్



2వ పేజీలో...

# కవిత ఆ వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారా

మొదటిపేజీ తరువాయి...

ఇస్తారు, ఆ మరుసటి రోజే సంతోష్ రావుని ఘాటుగా విమర్శిస్తారు. వీళ్లే నన్ను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించారు అని ఆమె అంటారు, ఇదంతా సోషల్ మీడియాలో మైలేజ్ కోసం ఆమె ఇలా మాట్లాడుతున్నారు అని అంటున్నారు. అయినా సరే ఆమె అనుకున్న మైలేజ్ రావడం లేదని కూడా వినిపిస్తోంది. తాజాగా ఆమె నిజామాబాద్ మీటింగులో మాట్లాడుతూ తాను హరీష్ రావుని సంతోష్ రావుని క్షమిస్తానేమో కానీ ప్రశాంత్ రెడ్డిని అసలు క్షమించను అంటూ హాట్ కామెంట్స్ చేశారు. దీంతో ఆమె బాధ ఏమిటో ఎవరికి అర్థం కావడం లేదని అంటున్నారు. కవిత మాట్లాడుతున్నది చూస్తే ఫక్తు ఫ్యామిలీ పంచాయతీగానే ఉంది. ఆమె బీఆర్ఎస్ నుంచి ఆ మధ్యన సస్పెండ్ అయ్యారు. ఈ రోజుకీ ఆమె అదే మాట మాట్లాడుతున్నారు. ఇదంతా జనంలో సానుభూతి కోసమే అని అంటున్నారు. అయితే అది రాకపోవడంతో ఆమె ఎవరెవరినో ముందు పెట్టి విమర్శలు చేస్తున్నారు. నిజానికి బీఆర్ఎస్ కేసీఆర్ ది. దాని వ్యవహారాలు మొత్తం చూస్తోంది కేటీఆర్. మరి ఒకరు తండ్రి అయితే మరొకరు అన్నయ్య, ఇలా సాగే ఫ్యామిలీ పంచాయతీలో ప్రశాంత్ రెడ్డికి కానీ మరొకరికి కానీ ఏమి సంబంధం ఉంటుందని ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ కి ఎవరైనా కవిత గురించి చాడీలు చెబితే వింటారా, ఆయన ఎంతటి సీనియర్ నాయకుడో అందరికీ తెలుసు కదా అంటున్నారు. పైగా కుమార్తె గురించి తండ్రికి చెప్పే పరిస్థితి ఉంటుందా అని అంటున్నారు. తనను పార్టీ నుంచి బయటకు పంపాలన్నా ఉంచాలన్నా కేసీఆర్ కి కేటీఆర్ కే సర్వాధికారాలు ఉంటాయని ఆమెకు తెలియదా అని ప్రశ్నిస్తున్నారు. కానీ వారిని వదిలేసి వేరే వాళ్లను అంటే లాభమేంటి అన్న ప్రశ్నలు వస్తున్నాయి. రెడ్లను దూరం చేసుకుంటే , తెలంగాణా రాజకీయాల్లో రెడ్లు బలమైన శక్తిగా ఉన్నారు. నిజానికి బీఆర్ ఎస్ రెండు సార్లు అధికారంలోకి రావడానికి రెడ్లు కూడా ప్రధాన కారణం అని చెబుతారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి పార్టీ పరంగానే ఓటు బ్యాంక్ ఉంది కానీ సొంతంగా సామాజిక వర్గం ఓట్లు ఎంత అన్న చర్చ వస్తోంది. అలాంటిది రెడ్ల మీద విరుచుకుపడితే కవిత కొత్త పార్టీకి కూడా లాభమేంటి అని అంటున్నారు. అయినా సరే కవిత ప్రతీ జిల్లా తిరుగుతూ అక్కడ రెడ్డి నాయకుల మీద నోరు పారేసుకుంటున్నారు అని అంటున్నారు. ఆమె ఈ మధ్యనే నల్గొండ జిల్లాకు వెళ్లి జగదీశ్వర రెడ్డిని అంటే ఆయన లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చేశారు అని అంటున్నారు. ఆ తర్వాత ఆమె నుంచి నో కామెంట్ అన్నట్లుగా ఫుల్ సైలెంట్ అయిపోయారని చెబుతున్నారు. ఇక మహబూబ్ నగర్ జిల్లాకు వెళ్ళి మరో రెడ్డి ఆయనను అంటే ఆయన కూడా ఘాటుగానే కౌంటర్ ఇచ్చేశారు. రాజకీయం చేయడం అంటే : ఇపుడు నిజామాబాద్ వెళ్ళి ప్రశాంత్ రెడ్డిని టార్గెట్ చేస్తున్నారు అని అంటున్నారు. నిజానికి కవిత తన పార్టీ బీసీల కోసం అని చెప్పుకుని తిరుగుతున్నారు కానీ బీసీలతో ఆమెకు సంబంధం ఏంటని బీసీ సంఘాలే ప్రశ్నిస్తున్నారు. రాజకీయం చేయడం అంటే ఇది కాదు కదా అని కూడా అంటున్నారు. తమ పార్టీ విధానాలు చెప్పుకోవాలి, నిర్మాణాత్మక విమర్శలు చేయాలి, అధికార పార్టీ తప్పులు ఉంటే ఎత్తి చూపాలి కానీ తమ కుటుంబ పంచాయతీలు జనంలో ఎత్తుకుని కన్నీరు పెట్టినా లేక ఒక సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసినా నష్టం తప్ప లాభం ఏమి ఉంటుందని అంటున్నారు. మొత్తానికి కవిత రాజకీయం అంతా సోషల్ మీడియాలో హైప్ కోసం అన్నట్లుగానే ఉందని కామెంట్స్ వస్తున్నాయి.

# బీజేపీ పని షురూ...

మొదటిపేజీ తరువాయి...



రెట్టింపు చేయాలని ఆలోచిస్తోంది. ప్రస్తుతం రెండుగా ఉన్న కేంద్ర మంత్రి పదవులను నాలుగు చేయాలని బీజేపీ ఆలోచిస్తో అని అంటున్నారు. కాదు మహిళ బీసీ కోటాను కూడా అనుసరించి మరిద్దరికి కేంద్ర మంత్రి పదవులు ఇస్తారని అంటున్నారు. మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణకు కేంద్ర మంత్రిగా చాన్స్ ఖాయమని అంటున్నారు. అలాగే మల్కాజ్ గిరీ ఎంపీ ఈటెల రాజేందర్ కి కేంద్ర మంత్రి పదవి తథ్యమని అంటున్నారు. వీరిద్దరితో పాటు కొందరి సేవలను పార్టీ కోసం వినియోగించుకోవాలని చూస్తోంది అని అంటున్నారు. ఇక కేంద్ర మంత్రిగా సీనియర్ నేతగా ఉన్న కిషన్ రెడ్డిని బీజేపీ పార్లమెంటరీ బోర్డులోకి తీసుకుంటారు అని అంటున్నారు. తెలంగాణా నుంచి దక్షిణాది నుంచి బీజేపీ ఫోకస్ పెంచేందుకు ఇది ఉపయోగపడుతుందని అంటున్నారు. బీజేపీకి పార్లమెంటరీ బోర్డు చాలా కీలకం అని చెబుతున్నారు. ఎవరికి ఎక్కడ టికెట్ ఇవ్వాలన్నా ఈ అత్యున్నత విధాయక మండలి నిర్ణయిస్తుంది. ప్రధాని సహా కీలక నేతలు అంతా ఉండే ఈ బోర్డులోకి కిషన్ రెడ్డినితీసుకుంటారు అని అంటున్నారు. దాని ద్వారా రానున్న కాలంలో తెలంగాణా రాజకీయాన్ని మరింత క్లోజ్ గా మోనిటరింగ్ చేస్తారు అని అంటున్నారు. 2028లో జరిగే ఎన్నికల్లో ఎవరికి టికెట్ ఇవ్వాలి అన్నది కూడా ఇంకా బాగా అధ్యయనం చేసేందుకు ఇది దోహదపడుతుందని అంటున్నారు. అలాగే సమర్థులకు పనిమంతులకు టికెట్ ఇవ్వడం ద్వారా వచ్చే ఎన్నికల్లో గెలిచి తీరాలని బీజేపీ వ్యూహ రచన చేస్తోంది. అంతే కాదు బీజేపీలో ప్రముఖ నేతలలో ఒకరికి గవర్నర్ చాన్స్ కూడా ఇస్తారని అంటున్నారు. దాని వల్ల ఈ ప్రాంతం మీద బీజేపీ మరింతగా శ్రద్ధ చూపిస్తోంది అన్న సందేశం ఇవ్వాలని అనుకుంటోంది. ఇక రానున్న కాలంలో రాజ్యసభ సీటు వంటి పదవులు కూడా తెలంగాణాకు దక్కవచ్చు అని అంటున్నారు. మొత్తం మీద జాతీయ కార్యవర్గంలో చోటు లేదని భావించే చోట తెలంగాణా నుంచి కిషన్ రెడ్డిని పార్లమెంటరీ బోర్డులోకి తీసుకుంటారు అన్న ప్రచారం సాగుతోంది.

# ఇన్వెస్ట్ తెలంగాణలో... రక్షణ ఎక్స్ పో ప్రారంభించండి

మొదటిపేజీ తరువాయి...

భాగంగా బుధవారం రక్షణ శాఖ మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వీరు చర్చించారు. రక్షణ ఎక్స్పోలో ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు సంబంధించిన ప్రత్యేక సదస్సుతో పాటు ప్రతిష్టాత్మక ఎయిర్ షో, పారిశ్రామిక ప్రదర్శన, భూ రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించ నున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ంఆశవ్యాప్తంగా రక్షణ రంగంలోని పరిశ్రమలు, స్టార్టప్లు, యువ శాస్త్రవేత్తలు పాల్గొనే రక్షణ ఎక్స్పోకు హాజరై మార్గనిర్దేశం చేస్తే, వారికి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని రాజాన్సాంగ్ సీఎం పేర్కొన్నారు.హైదరాబాద్లో నిర్వహించే రక్షణ ఎక్స్పో 2026కు స్వాగతం పలికేందుకు తమ ప్రభుత్వం ఎదురుచూస్తోందని అన్నారు. రక్షణ ఎక్స్పో-2026ను అంతర్జాతీయ ప్రమాణాలతో విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని రాజ్నాథ్ సింగ్ కు తెలంగాణ సీఎం విజ్ఞప్తి చేశారు. ఎయిర్ నిర్వహణకు అవసరమైన గగనతల అనుమతులు ఇవ్వడంతో పాటు భారత వైమానిక దళానికి చెందిన విమానాలు, సూర్యకిరణ్, సారంగ్ ఏరోబాటిక్ బృందాలు ఈ ప్రదర్శనలో పాల్గొనేలా సహకరించాలని ఆయనను కోరారు. స్టాటిక్ ఎయిర్ క్రాఫ్ట్ ప్రదర్శనకు కూడా సహకరించాలన్నారు. భూ, నౌకా, వైమానిక దళాలకు చెందిన అత్యాధునిక రక్షణ వ్యవస్థలను ప్రదర్శనలో ఏర్పాటు చేయాలని, త్రివిధ దళాల ఉన్నతాధికారులు, ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్కోరారు. హెచ్ఏఎల్, బీఈఎల్, బీడీఎల్, ఎండీఎల్ తదితర రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు, డీఆర్డీవో ప్రయోగశాలలు రక్షణ ఎక్స్పోలో విస్తృతంగా పాల్గొని స్వదేశీ రక్షణ సాంకేతికతను ప్రదర్శించాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. చేశారు. విదేశీ రక్షణ శాఖ ప్రతినిధులు, ద్వైపాక్షిక రక్షణ ప్రతినిధి బృందాలు, అంతర్జాతీయ రక్షణ సంస్థల ప్రముఖులతో సమావేశాలు నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 750 ఎకరాలు భూసేకరణ చేపట్టిందని రాజాథ్ సింగ్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. రక్షణ మొత్తం 1,500 ఎకరాలు కోరిందని.. మరో 750 ఎకరాలు నేకరించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖత వ్యక్తం చేశారు. మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర మండలంలోడీఆర్డీఎల్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు 416.18 ఎకరాల భూమిని కేటాయిం వేందుకు ఇప్పటికే టీజీఐఐసీ అంగీకరించిందని రక్షణ శాఖ మంత్రికి రేవంత్ రెడ్డి వివరించారు. ఎకరానికి కాకుండా మొత్తం భూమికి సంవత్సరానికి కేవలం రూ.1 నామమాత్రపు లీజు అద్దెతో 33 సంవత్సరాలకు ఈ భూమిని కేటాయించనున్నట్లు వివరించారు. అవసరమైతే దానిని మరో రెండుసార్లు లీజు పొడిగించుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ సమావేశంలో మంత్రి జి. వివేక్ వెంకటస్వామి, ఎంపీలు ఎం. అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల్ పాల్గొన్నారు

## ఆదిలాబాద్, మామునూరు (వరంగల్) విమానాశ్రయాల
# నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

మంత్రి విజ్ఞప్తి చేశారు. మామునూరు (వరంగల్) విమానాశ్రయం టెండర్లను రెండు వారాల్లో పిలిచి డిసెంబర్ నాటికి ఖరారు చేసి పనులకు అదే నెలలో శంకుస్థాపన చేస్తామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి తెలిపారు.తెలంగాణలో చాపర్ల ద్వారా హెలీ టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని రామ్మోహన్ నాయుడుకి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. హెలీ టూరిజంతో తెలంగాణలో పర్యాటక రంగం మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుందని చెప్పారు. హుస్సేన్ సాగర్లో సీ-ప్లేన్ ల్యాండింగ్కు సంబంధించిన నివేదికను రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని ఈ సందర్భంగా పౌర విమానయాన శాఖ అధికారులు ముఖ్యమంత్రి కి తెలిపారు.ఈ సమావేశంలో ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ , సురేశ్ షెట్కార్ , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల రావు



, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు , సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా పాలంపేటలోని 'గొల్లల గుడి'కి జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తింపు

## భారత పురావస్తు అధ్యయన విభాగం (ఏఎస్ఐ) అధికారిక లు

**ములుగు జిల్లా, 02:** తెలంగాణలోని ములుగు జిల్లా, పాలంపేటలో గల 'గొల్లల గుడి'ని జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన జారీచేసింది.ఈ మేరకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ పరిధిలోని భారత పురావస్తు అధ్యయన విభాగం (ఏఎస్ఐ) జారీ చేసిన 31.08.2026 నాటి ప్రకటన నం.ఎస్.ఒ.4802(ఇ) 'గెజిట్ ఆఫ్ ఇండియా' (ప్రత్యేక సంచిక) పార్ట్- ఎఎలోని సెక్షన్ 3 ఉప సెక్షన్ (తితి) కింద ప్రచురితమైంది. "ప్రాచీన కట్టడాలు-పురావస్తు ప్రదేశాలు-అవశేషాల చట్టం-1958" (1958నాటి 24వ చట్టం)లోని సెక్షన్ 4, ఉప-సెక్షన్ (3) కింద సంక్రమించిన అధికారాల మేరకు 'ఏఎస్ఐ' ఈ ప్రకటన జారీ చేసింది.ములుగు జిల్లా పాలంపేట గ్రామంలోని యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం 'కాకతీయ రుద్రేశ్వర' (రామప్ప) ఆలయానికి నైరుతి దిశలో ఈ 'గొల్లల గుడి' ఉంటుంది. ఇది తూర్పు ముఖంగా గల మండపం, దాని చుట్టూ మూడు గర్భాలయాలతో కూడిన 'త్రికూటాలయం'గా కనిపిస్తుంది. దీని ప్రహరీ శిల్పాలంకృతమై, పైకప్పు అంచు నిర్మాణం, ద్వారబంధాల వద్ద చెక్కిన హంసల వరుసతో, 'సునిశిత రంధ్రాల వల' పనితనంతో ఈ ఆలయం ఎంతో విశిష్టమైనదిగా అలరారుతోంది.ఈ ప్రధాన గుడికి ముందు వైపున రెండు ప్రత్యేక ఉప ఆలయాలు ఎంతో అందంగా చెక్కిన



ద్వారపాలకుల విగ్రహాలతో అలంకృతమై ఉంటాయి. వీటికి ముందు గల అంతరాలయాల అంచులు కూడా చక్కని తెరలతో శోభాయమానంగా కనిపిస్తాయి. ప్రధాన ఆలయ నిర్మాణం ముందు భాగాన మండపం గుండా మధ్యలో గల ప్రధాన మందిరానికి మార్గం ఉంటుంది. దీనికి ఉత్తర, దక్షిణ, పశ్చిమ దిశలలో అంతరాలయాలతో మూడు గర్భాలయాలు కూడా ఉంటాయి. ఆలయ కుడ్యాలపై కనిపించే వివిధ గూళ్లలో విష్ణుమూర్తి, లక్ష్మి, గణేశుడు, మహిషాసురమర్దిని విగ్రహాలు దర్శనమిస్తాయి. జంతువుల ఆకారాలు, పుష్పాలంకరణతో కూడిన ఎత్తయిన వేదికపై ఈ ఆలయం నిర్మితమైంది.

# కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యిరోజుల పాలనపై బిఆర్ఎస్ ఛార్జ్ షీట్...

మొదటిపేజీ తరువాయి

బుధవారం రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి 1000 రోజుల దగా పాలనపై హరీశ్ రావుతో కలిసి తెలంగాణ భవన్ లో షార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ఎటు చూసినా విధ్వంసం, వికృతం. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన కాదు.. ఇది పీడన. జలద్రోహం చేస్తున్న జలగల పాలన. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో. పేదల భూములు నిషేధిత భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమీషన్లు తీసుకుంటున్నారు. అభివృద్ధి పనులు చేయకున్నా.. రాష్ట్ర ప్రభుత్వం 4.50లక్షల కోట్ల అప్పులు చేసింది. కాంగ్రెస్ అసమర్థత ప్రొ మ్యాక్స్, అవినీతి అల్ట్రామ్యాక్స్, అరాచకం ఐమ్యాక్స్ అంటూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారు చేసింది. రూ.50వేల కోట్లు రుణమాఫీ చేస్తామని.. రూ.20వేల కోట్లు చేశారు. రుణమాఫీ చేస్తామని.. సీఎం రేవంత్రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టారు. మాఫీ చేయకుండానే.. 70శాతం మంది రైతులకు కుచ్చుటోపీ వెట్టారు. తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా కేసీఆర్ మారిస్తే.. కాంగ్రెస్ నాశనం చేసింది. రాష్ట్రంలో దరిద్రం దండయాత్ర మొదలు పెట్టి వెయ్యి రోజులు అయింది. రాష్ట్ర సంపదను కొల్లగొట్టే విషయంలో సీఎం, మంత్రులు కొట్టుకుంటున్నారు. కాంగ్రెస్ పాలనలో దిల్లీకి మూటలు.. పదవుల కోసం కీచులాటలు తప్ప ఏం లేదు. రైతుబంధు బంద్ అయ్యింది.. రాహుల్ బంధు మొదలైంది. గోదావరి, కృష్ణా జలాల వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరిగితే మిమ్మల్ని వదిలిపెట్టం. కాళేశ్వరం మీద కక్షకట్టి.. రైతులను శిక్షిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలు, మెస్సీ కోసం నిధులు భారీగా ఖర్చు చేస్తారు. కానీ, రైతులకు నీళ్లు ఇచ్చేందుకు మాత్రం డబ్బులు ఖర్చు పెట్టరు. కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జాబ్ క్యాలెండర్ పేరిట.. జాబ్స్ క్యాలెండర్ ఇచ్చారు. ఢిల్లీలో రాహుల్ జెన్ జీని వెంటపెట్టుకొని.. ప్రజాస్వామ్యమని కొటేషన్లు చెబుతున్నారు. తెలంగాణలో మాత్రం నిరుద్యోగులపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. మాజీ మంత్రులు హరీశ్రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ తో పాటు పలువురు సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు. ఎంగిలి విస్తరాకుల దగ్గర కుక్కలు కొట్టుకున్నట్లు.. రాష్ట్ర సంపాదన కోసం మంత్రులు, ముఖ్యమంత్రి తన్నుకున్నారు. ప్రజా పాలన కాదు వెయ్యి రోజుల శని పాలన అన్నారు. వెయ్యి రోజులుగా ప్రజలకు నరకం చూపిస్తున్నారు. ఆర్థిక, సామాజిక



విధ్వంసం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ఈ శతాబ్దం అతి పెద్ద మోసం కాగ్రెంస్ మోనిఫెస్టో అని విమర్వచించరు. జల ద్రోహం చేస్తున్న జలగల పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు చంచాగిరి చేస్తూ గురువుగారికి దక్షిణగా కృష్ణా. గోదా గోదావరి నీళ్లు ఇస్తున్నాడు. అందాల పోటీలకు పెట్టిన ఖర్చులో పదో వంతు ఖర్చు చేస్తే కాఫర్ డ్యాం కట్టి నీళ్లు ఇయ్యొచ్చని ఇంజిర్లు చెప్పారు. వారికి బెల్టు ట్రీట్మెంట్ ఉంటుందని భయపెట్టారన్నారు. ఎస్ఎల్బీసీ కుప్పకూల్చినా, చెక్కు ద్యాంలు కూలినా బీజేపీ, ఎన్డీఎన్ఏ నోరు తెరువదు.జీఆర్ఎంబీలో తెలంగాణ ప్రాజెక్టులు రద్దు చేయాలని ఎజెండా పెడితే పారిపోతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు మోచేయి నీళ్లు తాగే అధికారి ఆదిత్య నాద్ దాస్ ను సలహాదారుగా పెడితే తెలంగాణకు నీళ్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ఖస్త్ర భూములను కొల్లగొడుతున్నారు. రూ.50 వేల కోట్లతో రుణమాఫీ చేస్తామని రూ.20 కోట్లతో ముగించారని మండిపడ్డారు. నీళ్లు అడిగితే కోసి రక్తం చల్లమన్నారు. యూరియా అడిగిన రైతులపై లాఠీ చార్జి చేశారు. కాళేశ్వరంపై కక్ష రైతన్నకు శిక్ష, మోటర్లకు మీటర్లు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు బందు అయింది. రాహుల్ బంధ్ చాలయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగున్నర కోట్ల అప్పు చేశారు. రియల్ ఎస్టేట్ కుప్ప కూలింది. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పుడున్నది అచ్చ కాంగ్రెస్ కాదు, పచ్చ కాంగ్రెస్ కాదు, లుచ్చ కాంగ్రెస్ అని బీఆర్ఎన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో అసలైన కాంగ్రెస్ లేదని తెలంగాణ సమాజాం అనుకుంటుందన్నారు. మొదటి నుంచి వారికి కాకుండా మధ్యలో వచ్చిన వారికి అందలం ఎక్కించారన్నారు. పార్టీ కోసం పని చేసిన వారిని విస్మరించారన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఈ శతాబ్దం అతి పెద్ద మోసం కాగ్రెంస్ మోనిఫెస్టో అని విమర్శించారు.

# బీఆర్ఎస్ భారీ నిరసన..

## 420 హామీల ఫ్లెక్సీతో హోరెత్తిన తెలంగాణ చౌక్



**కరీంనగర్ 02:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు కరీంనగర్లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద సుమారు ఐదువందల మంది కార్యకర్తలు, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలతో కూడిన భారీ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. వారం రోజుల పాటు నిర్వహించనున్న పోరాట కార్యక్రమాల్లో భాగంగా తొలి రోజు బీఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశాయి. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతు భీమా, కల్యాణలక్ష్మి, ఫీజు రీయింబర్స్మెంట్, ఉద్యోగుల బెనిఫిట్స్, ఆసరా పెన్షన్ల పెంపు, యువతులకు స్కూటీల పంపిణీ వంటి హామీలు నెరవేరలేదని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ అమలయ్యే వరకు ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇవ్వాల్సిన బకాయిలను సూచిస్తూ రూపొందించిన 'బాకీ కార్డులను' ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్వయంగా బాటసారులు, వాహనదారులు, బస్సు ప్రయాణికులకు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నరదాసు లక్ష్మణ్‌రావు, పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, పలువురు పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ఫతేనగర్ రైల్వే స్టేషన్‌పరిశీలించిన ఎంపీ ఈటల

మొదటిపేజీ తరువాయి...

ఎంపీ ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరంలో ప్రతిరోజూ వేలాది మంది రైల్వే పట్టాలు దాటుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైళ్ల వేగం, ఫ్రీక్వెన్సీ పెరగడంతో పట్టాలు దాటే సమయంలో తరచూ ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. పెద్ద నగరాల్లో ప్రజల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని సాధ్యమైనన్ని ఎక్కువ చిన్న అండర్‌పాస్‌లు, అండర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని ఇప్పటికే రైల్వే మంత్రితో మాట్లాడినట్లు తెలిపారు.ఫతేనగర్ బ్రిడ్జిని పరిశీలించిన ఆయన, ప్రతిరోజూ సుమారు వెయ్యి మంది ఇక్కడ రైల్వే పట్టాలు క్రాస్ చేస్తున్నారని చెప్పారు. కూలిపోయిన పాత మెట్ల స్థానంలో కొత్తవి నిర్మించామని, త్వరలోనే ఫతేనగర్ బ్రిడ్జి పక్కనే ఆర్ఓబీ (ఖీూః) నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించారు.

R. HINDUSTAN
రిపబ్లిక్ హిందుస్థాన్
తెలుగు దినపత్రిక

# జీ.ఐ. సూచికల సాధనకు సమష్టి కృషి అవసరం

## జిల్లా కలెక్టర్ కె.హరిత




**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 02:** జిల్లాలో పాఠశాల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అధికారులు, ప్రధానోపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ కె.హరిత సూచించారు. బుధవారం ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల మోడల్ స్కూల్‌లో మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ, స్థానిక సంస్థల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యారంగంలో నాణ్యత, సమానత్వం, ప్రాప్యత, జవాబుదారీతనం, ఆవిష్కరణ వంటి అంశాల్లో జిల్లాను మెరుగైన స్థానంలో నిలిపేందుకు ప్రతి పాఠశాల ప్రత్యేక ప్రణాళికతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకుని విద్యార్థుల అభ్యసన ఫలితాలను పెంచాలన్నారు. యూడైస్ డేటాలో తప్పులకు తావివ్వొద్దుయూ-డైస్ ప్లస్‌లో పాఠశాలలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మౌలిక వసతులకు సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో, ఖచ్చితంగా నమోదు చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. డేటా నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి విద్యార్థికి అపార్ ఐడీ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, విద్యార్థుల విద్యా వివరాలను డిజిటల్ రూపంలో సమగ్రంగా నిర్వహించేందుకు అపార్ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఆధార్ వివరాల నమోదు, ధ్రువీకరణ, అవసరమైన మార్పులను కూడా సకాలంలో పూర్తి చేయాలన్నారు.

ఎఫ్‌ఆర్ఎస్ హాజరుపై ప్రత్యేక దృష్టి

ఉపాధ్యాయులు, విద్యార్థుల ముఖ గుర్తింపు ఆధారిత హాజరు వ్యవస్థ (ఎఫ్‌ఆర్ఎస్)ను క్రమం తప్పకుండా, సక్రమంగా వినియోగించేలా మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎఫ్‌ఆర్ఎస్ పనితీరు మెరుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.

విద్యార్థుల్లో కేవలం విద్యా సామర్థ్యమే కాకుండా మానసిక, సామాజిక, శారీరక, సృజనాత్మక, నైతిక విలువలను పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి, వారి సామర్థ్యాలకు అనుగుణంగా ప్రోత్సహించాలని సూచించారు.

నూతన అభ్యసన విధానాలకు ప్రాధాన్యం

ఎఫ్ఎల్ఎన్, విద్యార్థుల యూనిఫాంలు, సివిల్ వర్క్స్, స్కూల్ విజిట్స్, లీవ్ అకౌంట్ మేనేజ్‌మెంట్, డ్రాప్‌బాక్స్ క్లియరెన్స్, ఖాన్ అకాడమీ, ఏఐ ఆధారిత అభ్యసన విధానాలపై కలెక్టర్ సమీక్షించారు. పాఠశాలల పనితీరును మరింత మెరుగుపరిచేందుకు నూతన, ఆవిష్కరణాత్మక విధానాలను అమలు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ప్లానింగ్ కో-ఆర్డినేటర్, క్వాలిటీ కో-ఆర్డినేటర్, ఏపీఓ, ఏఎన్‌సీతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిపి సాప్ , జలశ్రీ పనులను వేగవంతం చేయాలి

## డీఎల్పీఓ అహ్మద్ ఉమర్ హుస్సేన్



**సిర్పూర్(యు),కెరమెరి సెప్టెంబరు 02:** గ్రామ పంచాయతీల పరిధిలో చేపడుతున్న (జిపిఎస్‌ఎపి) జలశ్రీ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని డీఎల్పీఓ అహ్మద్ ఉమర్ హుస్సేన్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పనుల పురోగతిని అడిగి తెల్సుకున్నారు. పనులకు సంబంధించిన రికార్డులు, వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. పనుల అమలులో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పెండింగ్ పనులను గుర్తించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం హట్టీ గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు విరివిగా మొక్కలు నాటాలని, నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని డీఎల్పీఓ సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహమ్మద్ అమ్జద్ పాషా, మండల పంచాయతీ అధికారి రామకృష్ణ ప్రసాద్, ఏపీవో మల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సిలబస్‌ను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

## కలెక్టర్ కె.హరిత



**,రెబ్బెన/ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 02:** ఇంటర్మీడియట్ విద్యార్థుల సిలబస్‌ను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, వార్షిక పరీక్షలకు పకడ్బందీగా సన్నద్ధం చేయాలని కలెక్టర్ కె.హరిత సూచించారు. బుధవారం రెబ్బెన మండలం ఇందిరానగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకుల హాజరు పట్టికలను పరిశీలించడంతో పాటు తరగతి గదులు, విద్యాబోధన తీరు, కళాశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులు వందశాతం కళాశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్, అధ్యాపకులను ఆదేశించారు. కంప్యూటర్ పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు అవసరమైన శిక్షణ అందించాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలి. అనంతరం రెబ్బెన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. సిబ్బంది హాజరు పట్టిక, మందుల నిల్వల గది, రోగులు చికిత్స పొందుతున్న గదులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య సేవల కోసం వచ్చే ప్రజలకు మెరుగైన చికిత్స అందించాలని, చిన్నచిన్న కారణాలతో రోగులను ఇతర ప్రాంతాలకు రిఫర్ చేయకుండా స్థానికంగానే సాధ్యమైనంత వరకు వైద్యం అందించాలని సూచించారు. నెలలు నిండిన గర్భిణుల విషయంలో అప్రమత్తంగా ఉండి సుఖప్రసవాలకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది విధుల్లో సమయపాలన పాటిస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నిరసన.. జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ**

**వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు**

**: కోవ లక్ష్మి**



**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 02:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ఆమె నాయకత్వం వహించారు. ప్రధాన రహదారి గుండా బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా కోవ లక్ష్మి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలతో పాటు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. వికలాంగులకు నెలకు రూ.6 వేల పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చారని, ఎంతమందికి ఆ పింఛన్ అందించారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతుభరోసా అందిస్తామని చెప్పి రైతులను నమ్మించి మోసం చేశారని విమర్శించారు. తులం బంగారం హామీ ఏమైంది. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద తులం బంగారం ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని కోవ లక్ష్మి గుర్తుచేశారు. వెయ్యి రోజుల పాలన పూర్తయినా ఎంతమంది లబ్ధిదారులకు తులం బంగారం ఇచ్చారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు భృతి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పటివరకు ఎంతమంది నిరుద్యోగులకు భృతి అందించిందో వెల్లడించాలని కోరారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, గృహలక్ష్మి పథకం తదితర హామీలను ఏమాత్రం అమలు చేశారో ప్రజలకు వివరించాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఒక్కదానినీ పూర్తిస్థాయిలో అమలు చేయలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ అని మండిపడ్డారు. విమర్శలకే పరిమితమైన పాలనముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై దృష్టి సారించకుండా ప్రతిరోజూ మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావులను విమర్శించడానికే ప్రాధాన్యం ఇస్తున్నారని కోవ లక్ష్మి ఆరోపించారు. వెయ్యి రోజుల ప్రజాపాలనలో సాధించిన ప్రగతి ఏమిటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి, ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం ప్రజల తరఫున పోరాడుతుందని, ప్రభుత్వం హామీలను అమలు చేయకుంటే మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని కోవ లక్ష్మి హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభకు డీడీ ప్రశంసలు



**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 02:** వావుదాం గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల (టి డబ్ల్యూ పి ఎస్) విద్యార్థుల ప్రతిభను డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ అభినందించారు. బుధవారం మోవాడ్ గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసేందుకు వెళ్తున్న ఆయన మార్గమధ్యలో వావుదాం పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యా ప్రగతిని తెలుసుకున్నారు. వివిధ అంశాలపై ప్రశ్నలు అడగ్గా విద్యార్థులు చురుగ్గా, ఆత్మవిశ్వాసంతో సమాధానాలు చెప్పడంతో డీడీ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో మంచి ప్రతిభ, జ్ఞానం, ఆత్మవిశ్వాసం కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఇందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించి అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించాలని సూచించారు. అనంతరం మోవాడ్ గిరిజన ఆశ్రమ పాఠశాలను డీడీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాబోధన, విద్యార్థుల హాజరు, పరిశుభ్రత, వసతి సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు వారి సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సోయం ఇంద్ర, వావుదాం ఉపాధ్యాయులు కుమరం భీము తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఓ.ఎఫ్.ఆర్., భూ సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి

**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 02:** జిల్లాలోని ఆర్.ఓ.ఎఫ్.ఆర్., భూ సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేద్దామని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ--ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని గిరిజనుల (అటవీ హక్కుల గుర్తింపు చట్టం), భూ సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. గిరిజనులకు సంబంధించిన భూ సమస్యలను చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవడం, అర్హులైన గిరిజనులకు అటవీ హక్కుల చట్టం ద్వారా కల్పించాల్సిన హక్కుల అమలు అంశాలపై చర్చించారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్., భూములకు సంబంధించిన సమస్యలను పరిశీలించి, క్షేత్రస్థాయిలో అవసరమైన చర్యలు చేపట్టడం ద్వారా గిరిజనులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, గిరిజనుల భూ హక్కుల పరిరక్షణకు సంబంధిత శాఖలు సమన్వయంతో సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు.

# ప్రభుత్వ పథకాల అమలులో వేగం పెంచాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య





**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 02:** ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో వేగం పెంచి, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని నెన్నెల మండలం లో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ, విద్యా కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. చిత్తాపూర్ గ్రామపంచాయతీలో నిర్మాణంలో ఉన్న వి.ఓ. భవన నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందుతున్న సేవలను పరిశీలించి, మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యసన సామర్థ్యాలను తెలుసుకున్నారు. బేస్‌లైన్ పరీక్షల ఫలితాలను పరిశీలించి, విద్యార్థుల అభ్యసన స్థాయికి అనుగుణంగా బోధనా ప్రణాళికలు రూపొందించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామపంచాయతీలో ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీ, ఫారాల స్వీకరణ, వివరాల నమోదు తదితర అంశాలపై సమీక్షించారు. అవసరమైన పత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని, ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో పంట కుంట నిర్మాణ పనులను పరిశీలించి, గ్రామస్థులతో మాట్లాడి పంట కుంట వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. వర్షపు నీటిని సంరక్షించుకోవడంతో పాటు వ్యవసాయ అవసరాలకు నీటి లభ్యత పెంచుకునేందుకు సమన్వయంతో కృషి చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నెన్నెల మండల సమాఖ్య ఆధ్వర్యంలోని యూనిఫాం కుట్టు కేంద్రాలను సందర్శించి యూనిఫాం కుట్టు పనుల పురోగతిని పరిశీలించి, నాణ్యతతో పాటు నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేసి విద్యార్థులకు సకాలంలో యూనిఫాంలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ను సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న సివిల్ పనులను పరిశీలించారు. మిగిలిన పనులను వేగవంతం చేయాలని, విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీర్‌ను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, నాణ్యత, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. పాఠశాల రికార్డులను పరిశీలించి, విద్యార్థుల హాజరు, ఎఫ్.ఆర్.ఎస్. హాజరు నమోదు, ఆపా ర్ ఎంట్రీ తదితర అంశాలపై సమీక్షించారు. విద్యార్థుల వివరాల నమోదులో ఎలాంటి జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, ఏపీవో, ఏపీఎం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# కెరమెరి నూతన ఎస్సైగా కె. రాజు

**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి సెప్టెంబరు 02:** కెరమెరి పోలీస్‌స్టేషన్ నూతన సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఎస్సై)గా కె. రాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

# హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ భారీ నిరసన

**'420 హామీలు 420 ఫిట్లు' ఫ్లెక్సీతో ఆందోళన..**
**కాంగ్రెస్ బాకీ కార్డుతో ప్రజల్లోకి ప్రచారం**
**ఆరు గ్యారెంటీలు పచ్చి మోసం.. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలి**
**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



హుజూరాబాద్,02: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తైన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో దాదాపు 3,000 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా "420 హామీలు ? 420 ఫిట్లు" అనే భారీ ఫ్లెక్సీని ప్రదర్శించి నిరసన తెలిపారు. అనంతరం ×"కాంగ్రెస్ బాకీ కార్డు"×ను ప్రజలకు పంపిణీ చేస్తూ ప్రభుత్వం అమలు చేయని హామీలపై విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు దేవాలయాల్లో దేవుడి సాక్షిగా ప్రమాణాలు చేసి ప్రజలకు గ్యారెంటీ కార్డులు అందజేశారని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి నేడు దాదాపు వెయ్యి రోజులు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. "వచ్చే నెల.. 100 రోజులు" అంటూ ప్రజలను నమ్మించి ఇప్పుడు మాట తప్పారని ఆరోపించారు.మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, రైతులకు రైతు భరోసా, రూ.2 లక్షల రుణమాఫీ, వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెంచిన పింఛన్లు, నిరుద్యోగ భృతి, విద్యా భరోసా కార్డులు, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ వంటి హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆయన ఆరోపించారు. ప్రజలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.రైతులు, మహిళలు, యువత, విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్న కౌశిక్ రెడ్డి, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నియోజకవర్గవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వై.ఎస్.ఆర్ వర్ధంతి

**సంక్షేమానికి చిరునామా వై.ఎస్.ఆర్**
**ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం**



**కరీంనగర్ 02:** మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో వై.ఎస్.ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వై.ఎస్.ఆర్ అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా నిలిచారని కొనియాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 అంబులెన్స్, ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. కరీంనగర్ జిల్లా అభివృద్ధిలోనూ వై.ఎస్.ఆర్ పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలన్న వై.ఎస్.ఆర్ ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అడవే ఆలయం.. ప్రకృతే దైవం..!

**వానల కోసం మొక్కులు.. పంటల కోసం ప్రార్థనలు**
**వనదేవతల సన్నిధిలో శివబోడి**



**తిర్యాణి 02:** పచ్చని వనం.. వనదేవతల పూజలు.. వానల కోసం మొక్కులు.. ప్రకృతి ఒడిలో వనభోజనాలు. అడవిని తమ బతుకులో భాగంగా భావించే గిరిజనులు తరతరాలుగా వస్తున్న శివబోడి సంప్రదాయాన్ని ఘనంగా కొనసాగించారు. తిర్యాణి మండలవ్యాప్తంగా బుధవారం శివబోడి వనభోజనాలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి అడవులు పచ్చగా కళకళలాడాలని, పంటలు బాగా పండాలని కోరుకుంటూ వనదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాల్లోని చిన్నా, పెద్దా తేడా లేకుండా అంతా కలిసి వనాలకు చేరుకున్నారు. పూజల అనంతరం వనంలోనే వంటలు చేసుకుని సామూహికంగా భోజనాలు చేశారు. ఆదిమకాలం నుంచి వస్తున్న శివబోడి సంప్రదాయాన్ని నేటికీ కొనసాగిస్తూ గిరిజనులు తమ మూలాలను గుర్తుచేసుకున్నారు. ఈ వేడుకలు కేవలం వనభోజనాలకే పరిమితం కాకుండా.. ప్రకృతిపై తమకున్న విశ్వాసాన్ని, తరతరాలుగా కాపాడుకుంటున్న సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పే వేడుకగా నిలిచాయి.

# గౌడలకు పెన్షన్ వచ్చే దాకా కొట్లాడుతాం

**జేఏసీ చైర్మన్ మడావి గుణవంత్‌రావు**
**గౌడ సంఘం ఆధ్వర్యంలో సన్మానం**



**జననినాదం, తిర్యాణి 02:** ఏజెన్సీ ఏరియాలో గౌడ కులస్తులకు పెన్షన్ అమలు చేయించే వరకు జేఏసీ తరఫున పోరాటం చేస్తామని అఖిలపక్ష జేఏసీ చైర్మన్ మడావి గుణవంత్‌రావు అన్నారు. గీత కార్మిక గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా గీత కార్మికులు పడుతున్న ఇబ్బందులను సంఘం సభ్యులు వివరించారు. మండలంలో సరైన రవాణా సౌకర్యాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. ప్రజా సమస్యలపై చేపట్టే పోరాటాలకు కులం, మతం, పార్టీలు చూడకుండా అందరూ కలిసి రావాలన్నారు. శాంతియుతంగా కార్యక్రమాలు చేపట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని, మండల ప్రజలంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# తిర్యాణిలో పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు

**అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్**

**తిర్యాణి 02:** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, సినీనటుడు పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు తిర్యాణిలో అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పవన్ కల్యాణ్ చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామని అభిమానులు పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ నాయకుడిగా ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమం, అభివృద్ధి కోసం చేస్తున్న కృషి అభినందనీయమని అభిమానులు కొనియాడారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ తనదైన ముద్ర వేస్తున్నారని అన్నారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. పవన్ కల్యాణ్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని, ప్రజా జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగదీష్, జడ సంతోష్, సాగర్, శ్రీకాంత్, అరుణ్, నాగేష్, అశోక్, నాగరాజు, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి చెక్కులు సకాలంలో అందేలా చర్యలు

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహమ్మద్ సుజాహిత్ ఖాన్**



**సిర్పూర్(యు),కెరమెరి సెప్టెంబరు 02:** నిరుపేద కుటుంబాలకు తమ ఆడబిడ్డల వివాహాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కల్యాణలక్ష్మి ఆర్థిక సాయాన్ని సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ సుజాహిత్ ఖాన్ కోరారు. ఈ మేరకు బుధవారం తహసీల్దార్ నాగార్జునకు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జులై 22న కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు మంజూరై పంపిణీ చేసినప్పటికీ, కార్యాలయానికి వచ్చిన చెక్కులను సకాలంలో లబ్ధిదారులకు అందించకపోవడంతో వాటి గడువు పూర్తయిందన్నారు. దీంతో చెక్కులను తిరిగి ఆర్డీవో కార్యాలయానికి పంపించాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. చెక్కులు పంపించి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు తిరిగి లబ్ధిదారులకు అందకపోవడం విచారకరమన్నారు.నిరుపేద ప్రజలు తమ ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం కల్యాణలక్ష్మి సాయం కోసం ఎదురుచూస్తుంటారని, అలాంటి పథకం విషయంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా లబ్ధిదారులు ఇబ్బందులు పడకూడదన్నారు. ఇకపై మంజూరైన చెక్కులను ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో పంపిణీ చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిర్ణీత సమయంలో అందించేందుకు అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ నాయకులు గిడ్డప్ప, మహమ్మద్, అయూబ్‌ఖాన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనలో భాగస్వామ్యంతో అభివృద్ధి

**నాలుగు కీలక రంగాలపై ప్రత్యేక దృష్టి**



**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 02:** వికసిత్ భారత్ ఏ2047 లక్ష్యానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి 'వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలు' రూపొందించనున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి. దత్తారావు తెలిపారు. బుధవారం నుంచి జిల్లాలో ప్రణాళికల రూపకల్పన ప్రక్రియ అధికారికంగా ప్రారంభమవుతుందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.125 రోజుల ఉపాధి హామీ శ్రమతో పనిచేయడానికి సిద్ధంగా ఉన్న ప్రతి గ్రామీణ కుటుంబానికి ఆర్థిక సంవత్సరంలో 125 రోజుల చట్టబద్ధ ఉపాధి హామీ కల్పించడమే విబి,జీ రామ్‌జీ చట్టం--2025 ప్రధాన లక్ష్యమని దత్తారావు తెలిపారు. గ్రామ పంచాయతీల వాస్తవ అవసరాలు, అందుబాటులో ఉన్న వనరులు, మౌలిక వసతులు, అభివృద్ధి లోటుపాట్లను గుర్తించి ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికలను రూపొందిస్తామన్నారు.నాలుగు రంగాలకు ప్రాధాన్యంనీటి భద్రత, గ్రామీణ మౌలిక వసతులు, జీవనోపాధి మౌలిక వసతులు, విపత్తుల నివారణ అనే నాలుగు కీలక రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులను గుర్తించనున్నట్లు తెలిపారు.318 రకాల పనుల గుర్తింపు గ్రామాల అవసరాలకు అనుగుణంగా 318 రకాల అభివృద్ధి పనులను గుర్తించడంతో పాటు 22 ప్రభుత్వ శాఖల సమన్వయంతో సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయనున్నట్లు దత్తారావు వెల్లడించారు.మండలానికి మూడు ప్రత్యేక బృందాలుప్రతి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలను కవర్ చేసేలా మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ బృందాల్లో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. ప్రణాళికల రూపకల్పన ప్రక్రియను సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సమన్వయం చేస్తూ నిరంతరం పర్యవేక్షిస్తారని తెలిపారు.గ్రామీణ ప్రజల సాధికారతతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో బలమైన, సుసంపన్నమైన గ్రామీణ భారత్ నిర్మాణమే లక్ష్యంగా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికల రూపకల్పనను వేగవంతం చేయనున్నట్లు డిఆర్డీఓ తెలిపారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోట్నాక గణపతి**
**మండలంలో వైఎస్సార్ వర్ధంతి**



**,తిర్యాణి 02:** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోట్నాక గణపతి అన్నారు. మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నైతం రాంచందర్ స్వగృహంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ముఖ్యమంత్రిగా రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం వంటి పథకాలను అమలు చేసి ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ఆయన తీసుకున్న నిర్ణయాలు నేటికీ ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని తెలిపారు. వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అంకితభావంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నైతం రాంచందర్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుదే విజయ్, తల్లండి సర్పంచ్ మంగు, పులి కొమురయ్య, కూన సురేష్, మల్యాల అశోక్, బుదే బానయ్య, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తిర్యాణిలో కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

**నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అజ్మీరా శ్యాంనాయక్**
**నూతన మండల అధ్యక్షుడు గణపతికి సన్మానం**



**,తిర్యాణి 02:** తిర్యాణి మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అజ్మీరా శ్యాంనాయక్ అన్నారు. తిర్యాణి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన కొట్నాక గణపతిని బుధవారం ఆసిఫాబాద్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తూ కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగాలని గణపతికి సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత పటిష్ఠం చేసి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు పెరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ నైతం రాంచందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దె విజయ్, కాంగ్రెస్ పార్టీ స్పోక్స్‌పర్సన్ కూన సురేష్, తలండి సర్పంచ్ నైతం మంగు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒప్పంద పద్ధతిన పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

**ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం.దేవోజీ**

**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 02:** ప్రభుత్వ వైద్య కళాశాలలో ఒప్పంద పద్ధతిన పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం.దేవోజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఒప్పంద ప్రాతిపదికన మార్చి 31, 2027 వరకు వాస్తవ అవసరం ఆగిపోయే వరకు / రెగ్యులర్ పోస్టులు భర్తీ అయ్యే వరకు ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ట్యూటర్ల పోస్టుల నియామకం కోసం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 9వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు హాజీపూర్ మండలం గుడిపేటలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నోటిఫికేషన్, అందుబాటులో ఉన్న పోస్టుల పూర్తి వివరాలు, దరఖాస్తు ఫారమ్ కళాశాల వెబ్ సైట్ https://www.gmcmancherial.org/లో సంప్రదించాలని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.